




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, జనవరి 24, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## రేషన్‌కార్డుదారులకు మరో శుభవార్త

● త్వరలో రేషన్‌షాపుల్లోనే కోడిగుడ్ల పంపిణీ

02



## బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

■ ట్విటర్ వేదికగా మోదీ భావోద్వేగం

02



## హైదరాబాద్‌లో కొత్తగా హెచ్‌సీఎల్ టెక్ సెంటర్

■ 3.20 లక్షల విస్తీర్ణంలో క్యాంపస్ ఏర్పాటు

■ విస్తరణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం

02



# తెలంగాణకు పెట్టుబడులు.. రూ.1.78 లక్షల కోట్లు

### దావోస్‌లో తెలంగాణకు వచ్చిన పెట్టుబడులపై ప్రభుత్వం ప్రకటన

**తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం**

**భారీ ఫలితం సాధించినట్లు వెల్లడి**

**రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జరిగిన ఒప్పందాల్లో ఇదే రికార్డన్న సర్కార్**

**వివిధ కంపెనీలతో పలు కీలక ఒప్పందాలు**

**గత ఏడాదితో పోలిస్తే నాలుగింతలు పెరిగిన పెట్టుబడులు**

**49,500 ఉద్యోగాల కల్పనకు అవకాశం**




హైదరాబాద్: దావోస్‌లో రికార్డు స్థాయిలో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులు, 49,500 ఉద్యోగాల కల్పనకు సంబంధించి పలు కంపెనీలుతో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి భారీగా పెట్టుబడుల సాధన లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం'.. ముందెన్నడూ లేనిరీతిలో భారీ ఫలితాన్ని సాధించినట్లు తెలిపింది. గత ఏడాది జరిగిన సదస్సులో కేవలం రూ.40 వేల కోట్ల పెట్టుబడులు సాధించగా.. ప్రస్తుత సదస్సులో నాలుగింతలకు పైగా పెట్టుబడులు వచ్చినట్లు పేర్కొంది. ఈ నెల 16న విదేశీ పర్యటనకు బయలుదేరిన రేవంత్‌రెడ్డి బృందం 17 నుంచి 19వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించింది. అనంతరం దావోస్‌కు చేరుకుని మూడురోజుల పాటు డబ్ల్యూఈఎఫ్ సమావేశాల్లో పాల్గొంది. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రత్యేక కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

**సమావేశాలు సక్సెస్ అయ్యాయన్న సర్కారు**

దావోస్‌లో పారిశ్రామికవేత్తలతో తెలంగాణ రైజింగ్ బృందం నిర్వహించిన సమావేశాలు విజయవంతమైనట్లు ప్రభుత్వం ప్రకటించింది. అమెజాన్, సన్ పెట్రో కెమికల్స్, టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్, మేఘా ఇంజనీరింగ్ సంస్థలు భారీ పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఐటీ రంగంలో దిగ్గజ కంపెనీలు హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్, విప్రో హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ ప్రణాళికలు ప్రకటించాయి. డేటా సెంటర్ల రంగంలో అమెజాన్, టిుల్మాన్, ఉర్సా, సిఫి, కంట్రోల్ ఎస్ సంస్థలు పెట్టుబిడులను ప్రకటించాయి. సోలార్ సెల్స్, రాకెట్ తయారీ, రక్షణ రంగంలోనూ భారీ ఎత్తున పెట్టుబడుల ఒప్పందాలు కుదిరినట్లు

(మిగతా 2వ పేజీలో)

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు-అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే... మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్‌ను, ఏపీ బ్రాండ్ ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు. దావోస్ పర్యటన ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు బృందం దావోస్ నుంచి జ్యూరిచ్ కు రోడ్డు మార్గంలో చేరుకున్నారు.



## ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా

# దావోస్ పర్యటన

**ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన**

**నాలుగు రోజుల పాటు వరుస సమావేశాల, సదస్సులతో బిజీ**

**వివిధ దిగ్గజ సంస్థలకు ఆహ్వానం నేడు కూడా దావోస్‌లో ఉండనున్న నారా లోకేశ**

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు-అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే... మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్‌ను, ఏపీ బ్రాండ్ ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు. దావోస్ పర్యటన ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు బృందం దావోస్ నుంచి జ్యూరిచ్ కు రోడ్డు మార్గంలో చేరుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరి ఈ రోజు అర్ధరాత్రి తరువాత సీఎం ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రి లోకేశ్ మరో రోజు అదనంగా దావోస్ లో ఉండనున్నారు. ఈ రోజు మరికొంత మంది పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్న లోకేశ్.... రేపు తిరుగుప్రయాణం అవుతారు.. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లోని

(మిగతా 2వ పేజీలో)

### ఏఐ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు

# రీ స్కిల్లింగ్ అవసరం

### ::: దావోస్ లో నారా లోకేశ్

**దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఏపీ మంత్రి నారా లోకేశ్**

**ఏఐపై ఆసక్తికరంగా ప్రసంగం.. ఏపీలో ఏఐ యూనివర్సిటీ స్థాపించబోతున్నామని వెల్లడి**



ప్రపంచవ్యాప్తంగా ఏఐ ట్రాన్స్ ఫార్మేషన్ కారణంగా డేటా సైంటిస్టులు, ఏఐ ట్రైనర్లు, ఎథికల్ ఏఐ స్పెషలిస్టులకు డిమాండ్ ఏర్పడుతుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. గ్లోబల్ ఎకానమీస్ & లేబర్ మార్కెట్లపై ఏఐ పరివర్తన ప్రభావం అనే అంశంపై దావోస్ ఆల్పెన్ గోల్డ్ హెూటల్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వరల్డ్ ఎకనమిక్ ఫోరం వైట్ షీల్డ్ ఆర్థిక విభాగం మాజీ చీఫ్ జెన్నీఫర్ బ్లాంకే, గూగుల్ డైరక్టర్ (గవర్నమెంట్ ఎఫైర్స్) సెలిమ్ ఎడే సంధానకర్తలు వ్యవహరించారు. సమావేశంలో మంత్రి నారా లోకేశ్ ఏఐ గురించి ఆసక్తికరంగా ప్రసంగించారు. "మ్యానుఫ్యాక్చరింగ్, కస్టమర్ సర్వీస్, డేటా ప్రాసెసింగ్ వంటి రంగాల్లో 25 నుంచి 30 శాతం వరకు టాస్కులు ఆటోమేషన్ అవుతాయి. దీని ప్రభావం ఆయా రంగాల్లో పనిచేసే ఉద్యోగులపై ఉంటుంది. ఏఐ ట్రాన్స్ ఫార్మేషన్ నేపథ్యంలో రీ స్కిల్లింగ్ అవసరం. ఇందుకోసం ప్రభుత్వాలు, కార్పొరేట్లు కలసి

(మిగతా 2వ పేజీలో)



## వచ్చే ఏడాదిలోగా లెండి ప్రాజెక్టు పూర్తి చేస్తాం

### ::: మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలతో మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: మహారాష్ట్ర-తెలంగాణ మధ్య నిర్మిస్తున్న లెండి ప్రాజెక్టును వచ్చే ఏడాది చివరినాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నాందేడ్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ రవీంద్రచవాన్, మాజీ ఎమ్మెల్యే హనుమంత్‌రావు పాటిల్ నేతృత్వంలోని ఆ పార్టీ బృందం గురువారం సచివాలయంలో ఉత్తమ్‌ను కలవగా, ఈ మేరకు హామీ ఇచ్చారు. 1984లో

(మిగతా 2వ పేజీలో)

## కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతృప్తిగా లేరు

ఎక్స్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



### ఫిబ్రవరి 11న సీతారామ ప్రాజెక్టుపై

# టీఏసీ సమావేశం

### ::: తెలంగాణకు శుభవార్త చెప్పిన సీడబ్ల్యూసీ



హైదరాబాద్: తెలంగాణకు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) శుభవార్త చెప్పింది. సీతారామ ఎత్తిపోతల పథకం/సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వరా దన్న ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాలను తోసిపుచ్చింది. ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతి ఇచ్చే అంశంపై చర్చించడానికి ఫిబ్రవరి 11న సీడబ్ల్యూసీకి చెందిన టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ(టీఏసీ) సమావేశం కానుంది. తెలుగు రాష్ట్రాల మధ్య గోదావరి జలాల వినియోగంపై ఒప్పందం కుదిరేదాకా లేదా ట్రిబ్యునల్ నీటి పంపకాలు తేల్చేదాకా ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను తదుపరి క్లియరెన్స్ కోసం కేంద్ర జల సంఘానికి పంపించరాదని గోదావరి బోర్డును కోరుతూ ఏపీ లేఖ రాసింది. ఇవేమీ పరిగణనలోకి తీసుకోకుండా సీతారామకు సాంకేతిక అనుమతులు ఇచ్చే అంశంపై చర్చించడానికి సీడబ్ల్యూసీ ముందుకెళ్లనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీతారామ ఎత్తిపో తల పథకాన్ని 2026 మార్చి నాటికి పూర్తి చేసి, 3,28,853 ఎకరాల కొత్త ఆయకట్టుతోపాటు, 3,45,534 ఎకరాల స్థిరీకరించిన ఆయ కట్టును కలుపుకొని 6.74 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీళ్లివ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సీతారామ ఎత్తిపో తల పథకాన్ని 2016 ఫిబ్రవరి 18వ తేదీన రూ.7,926.14 కోట్ల

(మిగతా 2వ పేజీలో)

# సంస్థాన్ ప్రజాపాలన గ్రామసభలో గందరగోళం!

## లబ్ధిదారుల పేర్లు ప్రకటించకపోవడంపై గందరగోళం.. ఇది ప్రజా పాలన గ్రామసభన.. పోలీసు బందోబస్తు తో ప్రజల నిర్బంధం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్‌సాగర్) :సంస్థాన్ ప్రజాపాలన గ్రామసభలో గందరగోళం పరిస్థితి నెలకొంది, గ్రామ సభలో లబ్ధిదారుల పేర్లు ప్రకటించకపోవడంతో ఆగ్రహించిన ప్రతిపక్ష బిజెపి, బిఆర్ఎస్ నాయకుల ప్రశ్నలకు సమాధానం తెలుపని అధికారులు, గత గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో లబ్ధిదారుల పేర్లు ప్రకటించడంతో, ప్రజల్లో గొడవలు మొదలయ్యాయని తెలుసుకున్న అధికారులు,



సంస్థాన్ నారాయణపురం ప్రజా పాలన గ్రామసభలో లబ్ధిదారుల పేర్లు ప్రకటించకపోవడంతో గందరగోళం మొదలైందని సమాచారం, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి 6 గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణ తోటి కాలయాపన చేస్తుందని మండిపడ్డారు నాయకులు, ప్రజా పాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, పేరుతో దరఖాస్తులు కాదు, మేము ఎప్పుడో దరఖాస్తు చేసుకున్న 6 గ్యారంటీలు మాకు ఇస్తానన్న కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎప్పుడు ఇస్తారో చెప్పాలని, ప్రతి మహిళలకు 2500/ఎప్పుడిస్తారో చెప్పాలని, 4000 వృద్ధాప్య పింఛన్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని ప్రజలు నిలదీయడంతో, అధికారులు అవాక్కయ్యారు, బిజెపి, బీఆర్ఎస్ నాయకుల ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పకపోవడంతో ప్రజా పాలన గ్రామసభ గందరగోళంగా మారింది,



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 6 గ్యారెంటీలు అమలు చేయకుండా ఎన్నిసార్లు దరఖాస్తులు స్వీకరిస్తారు, స్థానిక ఎన్నికల లబ్ధి కోసమే తప్ప ప్రజల అవసరాలు తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు, బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్, గతంలో ప్రకటించిన హామీలు ఉచిత బస్సు సౌకర్యం తప్ప గ్యాస్, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, అరకొర అమలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు, అమలు కానీ హామీలతో గ్రామసభలో దరఖాస్తులతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు,బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో నిర్వహించాలంటే కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వాలని, ప్రతి ఇంటికి మహిళలకు 2500/అందించాలని, విద్యార్థినిలకు స్కూటీలు అందజేయాలని, అన్ని అమలు చేశాకే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించాలని డిమాండ్ చేశారు, ఏ అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని తెలిపారు, బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్



కెసిఆర్ ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అమలు చేసిందా చెప్పాలని డిమాండ్ చేశారు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిందా తెలపాలన్నారు, ప్రజా పాలనలో ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం చూసి ఓర్వలేని ప్రతిపక్ష బిఆర్ఎస్- బిజెపి నాయకులు ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు, మీరు అమలు చేయలేని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం చూసి ఓర్వలేక ప్రజా పాలన గ్రామసభలో కుట్రపూరితంగా అల్లర్లు లేపుతున్నారని అన్నారు, ప్రతిపక్షాలు ఎన్ని కుట్రపూరిత పన్నాగాలు పండిన, నూటికి నూరు శాతం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారాధ్యంలో మునుగోడు నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు మేము కృషి చేస్తామని అన్నారు, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి.



**సంస్థాన్ నారాయణపురం ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్హత కలిగిన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరిని రాజకీయాలకతీతంగా ఎంపిక చేస్తామని ప్రకటించడంతో ప్రజా పాలనలో పారదర్శకత పాటించి గ్రామస్తులకు నిరుపేదలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు దీంతో పని రాజకీయ పార్టీల నాయకులు సద్దుమణి గారు**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ప్రజాపాలన పేరుతో ప్రజల నుండి ఒకే దరఖాస్తు ద్వారా కాంగ్రెస్ 6 ఎన్నికల హామీలు గ్యారంటీ లు అమలు కోసం దరఖాస్తులు స్వీకరించి సంవత్సరం గడిచిన తర్వాత గ్రామసభలు నిర్వహించి దరఖాస్తుదారుల పేర్లను చదవడం జరిగింది.ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇండ్లు ,రైతు కూలీల భరోసా, రైతు భరోసా పథకాల అర్హులైన వారికి ఆయా పథకాలను అమలు చేస్తాం అని చెప్పారు.గ్రామ సభలో అర్హులను జాబితా ప్రకటించి అందులో లబ్ధి దారులలో అనర్హులు ఉంటే గుర్తించి తొలగించాలి. కానీ అధికారులు వారికి వచ్చిన ప్రతి దరఖాస్తుదారునీ పేరు చదువు తప్పించుకుతున్నారు.దానికి గ్రామ సభలు నిర్వహించవలసిన అవసరం లేదు. నేరుగా ప్రభుత్వ వెబ్సైట్లో దరఖాస్తుదారుల వివరాలు ప్రజలు చూసుకునేలా ఉంచితే సరిపోయేది.అంగులు ఆర్భాటాలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన బి.ఆర్.స్ ప్రభుత్వంలో కనీసం దరఖాస్తులు తీసుకున్న నాదుడు లేదు.అన్ని అక్రమ పద్ధతిలో ప్రభుత్వం పథకాలు జెండా మోసినోడిగే ఇచ్చారు.కాంగ్రెస్ బి.ఆర్.స్ పార్టీలు రెండు ఒకే బాటలో నడుస్తున్నాయి.ఈ పార్టీల పైన ప్రజల్లో వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తున్నది.ప్రభుత్వ పథకాలు ప్రజల పథకాలు కావు కార్యకర్తల తాయిలాలు అవుతున్నాయి.

**- బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు**

### అడిగితే అడ్డగింత...నిలదీస్తే నెట్టివేత



గ్రామసభలో ప్రభుత్వ సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు చేసుకున్న అర్హత గల లబ్ధిదారుల పేర్లను తెలియపరుస్తారనే ఆశాభావంతో గ్రామస్తులు ఉండే, కానీ అర్హత గల లబ్ధిదారుల వివరాలు తెలుపకుండా గత సంవత్సరం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను చదివి ఇందులో లేనివాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారే తప్ప ఎంతమందికి మంజూరయ్యాయి ? ఎవరు అర్హులు ? అనేది తేల్చి చెప్పడం లేదు కొంత గందరగోళమైనటువంటి పరిస్థితి అయినప్పటికీ నిజమైన అర్హులైన గ్రామస్తులకు అన్యాయం జరిగితే వారి పక్షాన బిఆర్ఎస్ పార్టీగా వారి వెంట నిలబడతం రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి.ప్రభుత్వ పెద్దలేమో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గ్రామస్తుల సమక్షంలో గ్రామసభలో నిర్వహించాలనీ,నాలుగు గోడల మధ్యలో కాదనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నప్పటికీ ఇక్కడ మన ఊర్లో అది పాటించకపోగా కనీసం వినతులను స్వీకరించే పరిస్థితి కూడా లేదు అర్హత కలిగిన నిరుపేదలకు అన్యాయం జరిగితే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం పేదల,అర్హుల పక్షాన నిలబడతాం. అన్నారు

**-బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు గుండమల్ల సతీష్**

# యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుకి అభినందనలు



బాలాపూర్, వార్త మిర్రర్ : అఖిలభారత యాదవ మహాసభ జైపూర్ లో భారత దేశవ్యాప్తంగా జరిగిన రాష్ట్రల కార్యవర్గాల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా చింతల రవిందర్ యాదవ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ని మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగపల్లి నారాయణ యాదవ్ , రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, దేవనమొని శ్రీనివాస్ యాదవ్ , దోటీ బాలరాజ్ యాదవ్ , కన్నెబోయిన అంజయ్య యాదవ్ , ఎడమ అనిల్ యాదవ్ కలిసి ఘనంగా సన్మానించి, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థులకు మెరిట్ పరీక్షలు నిర్వహించిన లార్డ్స్ విద్యాసంస్థ







బాలాపూర్, వార్త మిర్రర్ : లార్డ్స్ హై స్కూల్ జిల్లెలగుడా లో పదవ తరగతి విద్యార్థులకి స్కాలర్షిప్ మెరిట్ పరీక్ష ను నిర్వహించారు. ఈ సందర్భంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత సిద్దాల బీరప్ప మాట్లాడుతూ ప్రతిభ ఉన్న విద్యార్థులను ఉన్నత చదువులు చదువు కోవడానికి లార్డ్స్ విద్యా సంస్థ ఆర్థికంగా తమ వంతు కృషి చేస్తుందని తెలిపారు. లార్డ్స్ హై స్కూల్ జిల్లెలగూడా లో 10 వ తరగతి చదివే విద్యార్థులకి ప్రతిభ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షకు 324 మంది విద్యార్థులు హాజరైనారు.సంస్థ వైస్ చైర్మన్ బేర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లార్డ్స్ విద్య సంస్థలు విద్యార్థులకి మంచి ఫలితాలనే కాకుండా వారు ఉన్నత చదువులకు మేము అండగా నిలచి వారు ఏం చదివితే బాగుంటుందని కౌన్సిలింగ్ అందజేస్తామన్నారు. అదే విధంగా వారు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి ఆర్థికంగా చేయూతను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సంస్థ డైరెక్టర్ శ్రీమతి శ్రీలత గారు మాట్లాడుతూ లార్డ్స్ యాజ్యమాన్యం విద్యార్థులకు అన్ని విదాల తొడుపడటం ఉండడం వలన ఈ రోజు లార్డ్స్ విద్యార్థులు ఉన్నత శిఖరాలని అధిరోహించారన్నారు . ఈ కార్యక్రమంలో సంస్థ ప్రిన్సిపాల్ ఎం. ఎల్., ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మీర్‌పేట 16వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### ::: ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ వార్డు డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరై శంకుస్థాపనలు చేశారు. 16వ వార్డు డివిజన్ లోని 1)సాయి సామ్రాట్ నగర్ కాలనీలో 30 లక్షల భూగర్భ డ్రైనేజీ అవుట్ లెట్ పైప్ లైన్ పనులకు, జయభారత్ నగర్ కాలనీలో 10 లక్షల కమ్యునిటి హాల్ నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, డిప్యూటి మేయర్ తీగల విక్రమ్ రెడ్డి , స్థానిక 16 వార్డు డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ , జిల్లేలగూడ మాజీ ఎంపిటిసి సభ్యురాలు శ్రీమతి ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు ఉయ్యాల నవీన్ గౌడ్, ధనలక్ష్మి రాజ్ కుమార్ , సిద్ధల పద్మ అంజయ్య , సిద్దాల లావణ్య బీరప్ప , కోఆప్షన్ సభ్యులు పల్లేజంగయ్య గౌడ్, టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి , జ్ఞానేశ్వర్ చారి , భమబోమ్మర బోయిన యాదగిరి ముదిరాజ్ , సుర్వి లతా శేఖర్ గౌడ్ , డిఇ వెంకన్న , ఎఇ శ్రీనివాస్ , వార్డు అధికారి జాహ్నవి , బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ , కాంటెస్టెడ్ కార్పొరేటర్లు , జయ భారత్ నగర్ కాలని, సాయి సామ్రాట్ నగర్ కాలనీ, విజయపురి కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు మన్నెంరెడ్డి, మధు , చంద్రూ నాయక్ వారికార్యవర్గం సభ్యులు నివాసులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సబితమ్మ అభిమానులు పాల్గొన్నారు.

# మర్రిచెట్టుతండా గ్రామసభలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ మౌనిక ఐపీఎస్

దేవరకొండ జనవరి 23 వార్త మిర్రర్ :: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో దేవరకొండ మండలం మర్రిచెట్టు తండలో నిర్వహించిన గ్రామ సభకు దేవరకొండ డివిజన్ అడిషనల్ ఎస్పీ మౌనిక ఐపీఎస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు గ్రామానికి సంబంధించిన సంక్షేమ పథకాల అర్హత జాబిత, తదితర వివరాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు కృషి చెయ్యడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి విజ్ఞప్తిలు అభ్యంతరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ, రెవిన్యూ, గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలియజేశారు అనంతరం పోలీస్ బందోబస్తును పరిశీలించి ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఏదైన గ్రామం లో సమస్య తలెత్తితే వెంటనే హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్,మాజీ ఎంపిటిసి కొర్ర రామ్ సింగ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ శ్రీను నాయక్, పంచాయితీ కార్యదర్శి కీర్తీ, ఏఈఓ ధరణి, నోడల్ అధికారి అఖిల్ ఫీల్డ్ అసిస్టెంట్ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 23 : ప్రభుత్వాలు మారుతున్న గాని చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలగానే మిగిలిపోయిందని, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోతే జిల్లా మంత్రులను అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని షాధిఖన లో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ 24వ మండల మహాసభ నిర్వహించడం జరిగింది. మహాసభ ప్రారంభ సూచికంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన జెండాను మండల అధ్యక్షులు బర్రె రాజు ఆవిష్కరించారు. అనంతరం నాయకులు అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మహాసభను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ.... పాలకులు మారుతున్న గాని చౌటుప్పల్లో డిగ్రీ కళాశాల కలగానే మిగిలిపోయిందని, గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం చండూరు బహిరంగ సభలో చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని, ఎన్నికల హామీగా మలుచుకుని ఏర్పాటు చేయకుండా కాలయాపన చేసిందని అన్నారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల కోసం ఊసు ఎత్తడం లేదని హైదరాబాద్ కి కూతవేటు దూరంలో ఉన్న చౌటుప్పల్ లోని విద్యార్థులు హైదరాబాద్ చదువుకోడానికి వెళ్తున్నారు కావున, ప్రభుత్వం తక్షణమే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పెండింగ్లో ఉన్న 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పల్లె శివకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగాదేవి సైదులు , ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు తడక మోహన్,లక్ష్మీపతి, బోదాసు నరేష్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు తీగుళ్ల శ్రీనివాస్, ప్రకాష్, మనోజ్, శ్రావణ్,వరుణ్,నగేష్,కిషోర్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.




# ఏబీవీపీ ఆధ్వర్యంలో "పరాక్రమ్ దివస్" సెమినార్



దేవరకొండ జనవరి 23 వార్త మిర్రర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి "పరాక్రమ్ దివస్" సందర్భంగా దేవరకొండలోని భవిత జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సెమినార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ కార్యకర్తలు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంకూరి శ్రీకాంత్ మాట్లాడుతూ "ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి తెల్లోడి గుండెల్లో నిద్రించి భారత మాత బానిస సంకెళ్ళను తెంచి భరత భూమికి స్వాతంత్ర్యాన్ని అందించినటువంటి నేతాజీ చిరస్మరణీయుడన్నారు. స్వాతంత్రోద్యమంలో "మీ రక్తాన్ని నాకు ఇవ్వండి నేను మీకు స్వతంత్రాన్ని ఇస్తాను"అని పిలుపునిచ్చి నిద్రాణమై ఉన్న యువతలో స్ఫూర్తిని నింపి స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన యోధుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. స్వాతంత్ర్యం అడుక్కుంటే వచ్చేది కాదని లాక్కోవా లనే తెగువను నేర్పిన ధీశాలి చంద్రబోస్ అని అన్నారు. తదితర నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ ఆ వీరునికి జననమే కానీ మరణం లేదని ఆ మహానుభావుని అడుగుజాడల్లో నేటి యువతగా మనం నడవాలన్నారు.ఈ దేశ యువతను మద్యం మహమ్మారి, డ్రగ్స్ నిషా నిర్వీర్యం చేస్తున్నదని, దేశ అభివృద్ధిలో, రక్షణలో యువతే కీలకమని అందుకే మద్యం, డ్రగ్స్ లేని సమాజాన్ని తయారు చేయడం కోసం ముందడుగు వేద్దామని ఒక బలమైన యువశక్తిని నిర్మిద్దాం అని అన్నారు.సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో ఆయన జయంతి రోజున డ్రగ్స్, మద్యం వ్యతిరేక ఉద్యమానికి నాంది పలుకుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర జాయింట్ సెక్రెటరీ మేడముని సంతోష్, ప్రేమ్, ప్రవీణ్, భాను విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

నేరడుగొమ్ము జనవరి 23 వార్త మిర్రర్ : నేరడు గొమ్ము మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్లో బాల్యవివాహాలు నిరోధించడానికి పిల్లలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవరకొండ ప్రాజెక్టు ఏసిడిపిఓ ఖతిజా బేగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ బాల్యవివాహాలను రూపుమాపాలని బాల్య వివాహాల పట్ల కలిగే అనర్థాల గురించి వివరించారు.బాల్యవివాహాల వల్ల ఆరోగ్యం పాడవుతుంది అని విద్య కూడా ఆగిపోతుంది అని వివరించారు.చదవడానికి తల్లి దండ్రుల ప్రోత్సాహంతో పాటు ప్రభుత్వం కూడా అవకాశాలను కల్పిస్తుంది అని బాలికలు ఉన్నత స్థాయి విద్యను అభ్యసించి స్వతహాగా వారు ఆర్థికంగా సామాజికంగా ఆరోగ్య పరంగా ఎదగాలి ఆడపిల్లలు స్వతహాగా ఎదగాలి అని ఆమె అన్నారు. ఆడపిల్లలు చదువుకోవడం వలన వారి తలరాత మార్చేది చదువు ఒక్కటి మాత్రమే కుటుంబం యొక్క ఆర్థిక వ్యవస్థను కూడా మార్చడానికి వీలవుతుంది ఆడపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేసి చెప్పాలని తెలియపరచారు. రక్తహీనతతో ఉన్న బాలికలు చదువులో కూడా వెనుక బాటుతనం కనిపిస్తుంది అని రక్తహీనత లేకుండా మన పరిసరాలలో దొరికే ఆహార పదార్థాలలో అన్ని పోషక విలువలు ఉంటాయి కాబట్టి అన్ని ఆహార పదార్థాలు తీసుకోవాలి అని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి కూడా వివరించడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. మేరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయురాలు భవాని అంగన్వాడి టీచర్లు పాల్గొనడం జరిగింది.




## సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందరికీ అందుతాయి

### ::: చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 23 : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందరికీ అందుతాయని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో భాగంగా 3వరోజు చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 3,17 వార్డులలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..వివిధ రకాల సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి మున్సిపాలిటీ లోని వార్డు సభలలో దరఖాస్తులను అధికారులు తీసుకుంటున్నారని,దరఖాస్తు చేసే సమయంలో ప్రజలు వారికి ఏ సంక్షేమ పథకం కావాలో దానికి టిక్ చేయాలని అన్నారు. లిస్టులో పేర్లు లేవని ప్రజలు నిరుత్సాహపడవద్దని, లేనివారు కూడా వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించే విషయమై ప్రజలకు ఎటువంటి అనుమానాలు అవసరంలేదని,అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు

# లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో చేతిరాత పరీక్ష



బాలాపూర్, వార్త మిర్రర్ : బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో దస్తూరి ( చేతిరాత ) పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన చేతిరాత పోటీల్లో పాఠశాల ప్రాంగణమంతా కోలాహలం నెలకొంది. లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ " ఈ పోటీ ప్రపంచంలో రాణించాలంటే చేతిరాత ఆవశ్యకత గురించి, మన అందమైన చేతిరాత మన వ్యక్తిత్వాన్ని, మంచి ప్రవర్తనను తెలియజేస్తుందని విద్యార్థుందరికీ చక్కగా వివరించారు. లార్డ్స్ వైస్ చైర్మన్ శ్రీ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే మంచి చేతిరాత లో శిక్షణ ఇవ్వడంలో విద్యార్థులలో మంచి మార్కులతో పాటు, ఓపిక, సహనం అలవడుతుందని, అందుకై చేతిరాతలో ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే శిక్షణ ఇస్తున్నామన్నారు. ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ రెడ్డి చేతిరాతలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మరియు ఉపాధ్యాయు లకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ....ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత,డీన్ సతీష్, దస్తూరి శిక్షకుడు వెంకట్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## యాద్గారు పల్లి అంగన్వాడి పిల్లలకు యూనిఫాం

మిర్యాలగూడ జనవరి 23:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆధ్వర్యంలో అంగన్వాడీ బడి లో పిల్లలకు బట్టలు పంపిణీ చేసారు. జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా అంగన్వాడి,ప్రైమరీ,హై స్కూల్ లో జరిగే ఆటల పోటీలకు బహమతులకు తన వంతు సహకారం గా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి చెక్కు ను అందజేశారు. కార్యక్రమంలో మాజి సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి ,తాజా మాజీ ఎంపీటీసీ ఎ.వెంకటయ్య, వెంకటమ్మ కోటేశ్వరావు, నక్క నగేష్,రామకృష్ణ రవి,రామకృష్ణ అంగన్వాడీ టీచర్ ప్రైమరీ స్కూల్, హైస్కూల్ హెడ్మాస్టర్, పాఠశాల పీడి బి వెంకటరత్నం లు గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆర్టిజన్స్ కార్మికులు రిలే నిరాహార దీక్షలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 23 : తెలంగాణ విద్యుత్ సంస్థలు లో పనిచేస్తున్న సుమారు 20 వేల ఆర్టిజన్స్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీవీఏజెసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ ఈ ఆఫీస్ ముందు ఆర్టిజన్స్ కార్మికులు రిలే నిరాహార దీక్షల నాలుగవ రోజు కు చేరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ బక్కన,బాలరాజ్ కన్వీనర్ ఎండీ హైమత్ కో,చైర్మన్ సిలివేరు విజయ్ కుమార్, ఆర్టిజన్స్ కార్మికులు కుసంగి శ్రీనివాస్, బత్తిని కర్ణ, కందాల మధు,కందాల దేవేందర్, బందెల మల్లేష్, కొంతం రంగారెడ్డి, బొడ్డు బిక్షం,కల్లూరి యాదగిరి,నాగటి స్వామి, వర్కాల వెంకటేశం, చింతకింది సురేష్, బొడిగె బాల శంకర్,లొడంగి నరేందర్, కోర్పూరి మహేష్,బైరి కృష్ణ,బొల్లం సైదులు, కొమ్ము సైదులు, కోసూరి వెంకటేశ్వర్లు, ఆర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## కిష్టంపేట ప్రజా పాలన గ్రామ సభ విజయవంతం

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 23 : తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలలో భాగంగా గురు వారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో గౌరవ స్పెషల్ ఆఫీసర్, రాయికల్ తహసీల్దార్ ఖయ్యుమ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించనైనది. ఇట్టి గ్రామ సభకు ప్రజలు అధికశాతంలో పాల్గొని విజయవంతం చేశారు. ఇట్టి గ్రామ సభలో రేషన్ కార్డులకు-137, ఇందిరమ్మ ఇండ్లకు-21, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా-25. మొత్తం 183 దరఖాస్తులు వచ్చిన్నవి. ఈ కార్యక్రమం లో ఏ.ఈ.ఓ సుమలత (అల్లీపూర్), గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ సంధ్య, సహాయకులు శంకర్, మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డ్ సభ్యులు, గ్రామ నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు, నాయకులు మరియు గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేతాజీ సేవలు మరువలేనివి: దేప శ్యాంసుందర్ ముదిరాజ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 23 : భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడడానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చాలా మందిని ప్రేరేపించారని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్, ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల నాయకులు నేతాజీ యువజన సంఘం సీనియర్ సభ్యులు పబ్బు రాజు గౌడ్ పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేప శ్యాంసుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. సుబాష్ చంద్రబోస్ బ్రిటీష్ వారితో పోరాడేందుకు ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేశారన్నారు. దేశం కోసం మీరు నాకు రక్తం ఇవ్వండి. నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను అని పిలుపునిచ్చి ఎంతోమందిని తన సైన్యంలో చేర్చుకుని బ్రిటిష్ వారిపై యుద్ధం చేశారన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచన కోసం చనిపోవచ్చు, కానీ ఆ ఆలోచన అతని మరణం తర్వాత కూడా చాలామంది జీవితాల్లోకి ప్రవేశించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బాబు, బొంతల ఓం ప్రకాష్, తుంగ నర్సిరెడ్డి, పబ్బు శ్రీనివాస్ గౌడ్ , ఈడుదుల హరిప్రసాద్ , ముదిగొండ మహేష్ , పిల్లి ఎర్రయ్య , దౌడి యాదగిరి , పటేల్ వెంకట్ రెడ్డి , ఈడుదుల కేశవ్, నెల్లికంటి హరిప్రసాద్ , ఎల్లంకి సురేష్ చారి, ఈడుదుల పరమేష్ , నెల్లికంటి శ్రీకాంత్, బుర్ర శివ కుమార్ , దౌడి రాజేష్ చందుపట్ల సాయి నేత, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు సీసీ డ్రైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ జనవరి 23 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో 30కోట్ల రూపాయలతో పట్టణంలోని 20 వార్డులో సీసీ రోడ్డు ,సీసీ డ్రైన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, సీసీ డ్రైన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను శంఖుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. పట్టణంలో పలు కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.30కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరిగింది అన్నారు. దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి సభ్యులందరూ సహకరించాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వ హయాంలో పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. కొన్ని వార్డుల ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,వైస్ చైర్మన్ రహాత్ అలీ, మాజి ఎంపీపీ జాని యాదవ్,పట్టణ కౌన్సిలర్లు కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్,హన్మంతు వెంకటేష్ గౌడ్, వడ్త్య దేవేందర్ నాయక్, భూదేవి సైదులు, రైయిస్, జయప్రకాశ్ నారాయణ,ప్రదీప్, శ్రీను,ఇల్లియస్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,సీనియర్



నాయకులు శిరందాస్ కృష్ణయ్య,పాప నాయక్,మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క సంజీవ కుమార్ యాదవ్,మున్సిపల్ ఏఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ 100 పడకల ఆస్పత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

### డాక్టర్లకు, సిబ్బందికి, షోకాజ్ నోటీసులు జారీ





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 23 : ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా డాక్టర్లు పని చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో గురువారం రోజున కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్స్,సిబ్బందిల అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది సిబ్బంది గైర్హాజరయ్యారని ఆరా తీశారు.విధులకు గైర్హాజరు అయనా వైద్యులకు,సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.జనరల్ సర్జన్ డాక్టర్ వివేక్, న్యాచురోపతి డాక్టర్ గీత, కాంపౌండర్లు అశ్విని,మెర్సీలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు.హాస్పిటల్ కి వచ్చిన పేషెంట్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని అన్నారు.హాస్పిటల్ లో ఉన్న ల్యాబ్ ను,ఓ. పి రిజిస్టర్ ను పరిశీలించి ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్మాసిస్ట్ ను మందుల స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మేరకు మందులను అందుబాటులో ఉంచాలన్నారు.హాస్పటల్ కు వచ్చిన పేషెంట్లను టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు పంపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లేబర్ రూమ్ ను పరిశీలించి,ప్రైవేట్ ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న వార్డులను కలెక్టర్ పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని, ఆసుపత్రి నిర్వ మెరుగ్గా ఉండాలన్నారు. నిర్మాణం లో ఉన్న 100 పడకల ఆసుపత్రి భవన పనులను పరిశీలించారు.నూతన భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆయన వెంట చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి.ఆస్పత్రి సూపర్డెంట్ అలివేలు వైద్యులు సిబ్బంది ఉన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన.. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలో తోటపల్లి గ్రామానికి చెందిన బంగారయ్య,మహేశ్,నాగమ్మ మరియు వెంకటాపురం గ్రామానికి చెందిన నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నగదు సహాయం అంద చేసిన బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది. అధైర్యపడవద్దు అండగా నేనుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, బండేల రామచంద్ర రెడ్డి, కృష్ణ గౌడ్,దుర్గ ప్రసాద్,రాఘవేందర్ గౌడ్,సురేందర్,నర్సింహ మంద రాజిరెడ్డి భూత అధ్యక్షులు మట్ట మహేష్ గౌడు పీ లింగారెడ్డి లడ్డు గౌడ సురేష్ శ్రీనివాస చారి లక్ష్మారెడ్డి ఎలికట్ట రవీందర్ రెడ్డి వెంకటాపూర్ నరసింహారెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీ మల్లురవిని శాలువతో సత్కరించిన పులగూర్ల కృష్ణారెడ్డి

కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామంలో గ్రామసభకి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ మల్లురవి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా కుర్మిద్ద గ్రామానికి చెందిన పులగూర్ల కృష్ణారెడ్డి ఎంపీ మల్లు రవి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. తమ గ్రామంలో ఉన్న సమస్యలను కల్వకుర్తి నుంచి కుర్మిద్ద రోడ్డు ప్రస్తావన, తిరుపతి రోడ్డు పై బ్రిడ్జి నిర్మాణం గురించి, కుర్మిద్ద నుంచి రాచాలపల్లికి రోడ్డు నిర్మాణం గురించి వినతి పత్రాన్ని ఎంపీ మల్లు రవికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి అందించడం జరిగింది.ఎంపీ మల్లు రవి వెంటనే స్పందించి పై అధికారులతో మాట్లాడి ఈ గ్రామంలోని సమస్యలను త్వరగా పూర్తయ్యేలా చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులగుర్ల కృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు యువకులు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వీరమల్ల యశోద మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన-ఉప్పల లింగస్వామి

### కుటుంబ సభ్యులకు 5000/- వేల ఆర్థిక సహాయం అందజేత

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గీతా కార్మిక కుటుంబానికి చెందిన వీరమల్ల యశోద అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి వారి నివాసానికి వెళ్లి యశోద మృతదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం కింద 5000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, బల్గురి శివసాగర్, బద్దుల యాదగిరి యాదవ్, మారగోని శంకర్ గౌడ్, వీరమల్ల నరసింహ గౌడ్, చుక్క రాములు తదితరులు పాల్గొన్నారు



## విద్యను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మిర్యాలగూడ, జనవరి 23 :-( వార్త మిర్రర్) : ప్రభుత్వ పాఠశాలలను అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు తెలిపారు .మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి గ్రామంలో అంగన్వాడి విద్యార్థులకు ప్రభుత్వ అందించిన దుస్తులను మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్ అంగన్వాడి సూపర్వైజర్ హేమతో కలిసి పంపిణీ చేశారు. గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల మెస్ చార్జీలు రెండింతలు పెంచారని తెలిపారు. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని, ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చెందాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊగ్గిడి అంజయ్య యాదవ్, బడేటి నాగరాజు, జంగిలి లింగయ్య యాదవ్, జెట్టి వెంకటయ్య , అంజయ్య ,సాదినేని అంజయ్య అంగన్వాడి టీచర్ ఇంద్రపల్లి సైదమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి

### ::: కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 23 : జనవరి 25న ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని భూ నిర్వాసితుల ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ..చాలాకాలంగా ట్రిబుల్ ఆర్ భూనిర్వాసితులు తమ భూములను కాపాడుకోవాలని, తమకు న్యాయం చేయాలని, తమ భావితరాలను కాపాడాలని రాజకీయ పార్టీలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రజాప్రతినిధులందరికీ వినతి పత్రాలు అందజేసిన కూడా ఫలితం లేకపోవడంతో, జనవరి 25వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాధర్నాకు పూనుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాలో ట్రిబుల్ ఆర్ లో భూములు, ప్లాట్లు కోల్పోతున్న భూ నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆర్ఎస్‌కె ఫౌండేషన్

### వేముల లక్ష్మీ నర్సమ్మ మరణించడం బాధాకరం-జనగాం పాండు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : భువనగిరి మండలం తొక్కపురం గ్రామానికి చెందిన, వేముల లక్ష్మీ నరసమ్మ చనిపోయిన విషయం తెలుసుకున్న, సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆర్.ఎస్.కె ఫౌండేషన్ తరపున తక్షణ సాయం కింద 5000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని తెలిపారు, ఇట్టి ఆర్థిక సహాయాన్ని భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు చేతుల మీదుగా వేముల లక్ష్మీ నరసమ్మ కుటుంబాన్ని పరామర్శించి, వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి 5000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో అనాజిపురం గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్ ,పద్మ మహేందర్ రెడ్డి, పుట్ట అరుణ వీరేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, శారద సత్యనారాయణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ముంత సత్యనారాయణ యాదవ్, మాజీ అధ్యక్షులు రాసాల శేఖర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు జనగాం మహేష్, నాగరాజు, జనగాం అశోక్, ముంత రమేష్, రాసాల సందీప్ మసాలా అశోక్ తదితరులు మీసేవ కార్యక్రమంలో పాల్గొన్నారు



## ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో భారతమాత పూజోత్సవం

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 23 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో భరత మాత పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మజా గరణ ప్రముఖ్ సురేందర్ మాట్లాడుతూ మన హిందూ సంస్కృతి సంప్రదాయాలను ధర్మ జాగరణ ద్వారా జాగృతం చేసి సనాతన ధర్మాన్ని కాపాడాలని వారు అన్నారు. హిందువులలో చైతన్యం నింపేందుకే గ్రామ గ్రామాన భారతమాత హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ఆర్.ఎస్.ఎస్ సంపర్క ప్రముఖ్ పందిరి లక్ష్మీ నరసయ్య , ధర్మ జాగరణ సంయోజక్ శీలం సంతోష్, మాజీ ఎంపీటీసీ ఉడత రవి, రవీందర్ రెడ్డి, పంచతి బాలరాజు, నరేష్, రాజేందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15000 రూ ఆర్థిక సాయం

ఆమనగల్ ప్రతినిధి శివ జనవరి 23 వార్త మిర్రర్ : కడ్తాల్ మండలంలోని పలు మృతుల కుటుంబాలను జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన దేవరీ శాంతమ్మ, కుమ్మరి లక్ష్మయ్య మృతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం సిద్ది శివ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున మూడు కుటుంబాలకు అందించగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సిద్ధిగారి శివ కుటుంబానికి 30000 ఆర్థిక సాయం అందించారు. అనంతరం రావిచెడు గ్రామానికి చెందిన కుమ్మరి మల్లయ్య హార్ట్ ఎటాక్ తో మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి మల్లయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఎంపీటీసీ కుమార్ రైతు సమితి అధ్యక్షులు నరసింహ బాలకృష్ణ మాజీ ఏఎంసీ డైరెక్టర్ లాయక్ ఆలీ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు మాజీ వార్డు సభ్యులు గణేష్ నాయకులు అంజి జితేందర్ రెడ్డి రమేష్ పవన్ కృష్ణ శ్రీకాంత్ రమేష్ సురేష్ దాసు వెంకటేష్ శివ యాదయ్య శ్రీశైలం సైదులు టిక్ లాల్ కృష్ణ కుమార్ ఇమ్రాన్ మల్లేష్ శ్రీను రాజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 23 : భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేటలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి గణేష్ ఉత్సవ కమిటీ రామాజీపేట వారి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు దుగ్యాల రమాపతిరావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదుర్కొనేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటన్ని కీర్తించారు. దేశం కన్నా ఏదీ మిన్న కాదు అని చెప్పిన ఆ యోధుని స్ఫూర్తి యువతకు ఆదర్శం కావాలి అన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ కమిటీ అధ్యక్షులు , కార్యవర్గం, దుగ్యాల రాజేశ్వరరావు, రవీందర్ రావు, కోల రాజు, సంతోష్ రావు,కొత్తకొండ రవి, పుప్పాల సాయి కృష్ణ, పందిరి శ్రీనివాస్, ఎనుగంటి రాములు, ఆర్యన్, నాగేల్లి గంగారం, గంగ స్వామి, పల్లికొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా నేతాజీ జయంతి

రాయికల్ మండలం కుమ్మరి పల్లి గ్రామంలో శ్రీ నేతాజీ యూత్ వారి ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ యువత, గ్రామ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, అగ్రికల్చర్ ఏఈవో లు పాల్గొన్నారు

# నేతాజీ సుభాస్ చంద్రబోస్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ జనవరి 23:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ లో అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకల్లో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్థానిక గాంధీనగర్ లోనీ నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతాజీ పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ జీవితం వారి ఆలోచన విధానాలు నేటి యువతకు ఎంతో ఆదర్శమని అన్నారు. అజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి స్వతంత్రం కోసం వారు చేసిన కృషిని వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలని అన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, నాయకులు ఉబ్బపల్లి కాశయ్య, షేక్ అబ్దుల్లా, అంబేద్కర్ యువజన



సంఘం కమిటీ అధ్యక్షుడు, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, సభ్యులు గూడూపూరి శ్రీనివాస్, రామకృష్ణ ఆర్కే, నేతాజీ స్కూల్ కరెస్పాండంట్ శ్రీపతి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బ్రిటిష్ సైనిక మూకలను గడగడలాడించిన స్వాతంత్ర్యయోధుడు నేతాజీ

### నేతాజీ జయంతిని బానిసత్వ విముక్తి దినంగా ప్రకటించాలి

### దాసు సురేశ్ అధ్యక్షులు , బీసీ రాజ్యాధికార సమితి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : భారతదేశ ఆత్మగౌరవ ప్రతీక ,తన అద్భుతమైన మేధాశక్తి, తెగింపుతో జైల్లలో మగ్గుతున్న ఖైదీలను, నిరాశ్రయులను, బాధితులను,అభాగ్యులను సైనిక శక్తిగా మలచి ఆజాద్ హింద్ పౌజ్ నెలకొల్పి బ్రిటిష్ సైనిక మూకలను గడగడ లాడించిన స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినమయిన జనవరి 23 ను,బానిసత్వ విముక్తి దినంగా ప్రకటించాలని,సిసలైన దేశభక్తుడు సుభాష్ చంద్రబోస్ కు భారతరత్న ప్రకటించాలని బీసీ రాజ్యాధికార వ్యవస్థాపక అధ్యక్షులు దాస సురేష్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం బాగ్ లింగంపల్లిలో బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా అట్టడుగు వర్గాలు బలహీనవర్గాల పట్ల ఆధిపత్య వర్గాల వివక్ష నేటికీ కొనసాగుతూనే ఉందని మండిపడ్డారు.ఆర్థిక రాజకీయ బానిసత్వంలో మగ్గుతున్న బీసీ బహుజన వర్గాలను,బానిసత్వం నుండి విముక్తి చేయటానికి క్షేత్రస్థాయి నాయకత్వ నిర్మాణాన్ని బీసీ రాజ్యాధికార సమితి ఇప్పటికే అన్ని జిల్లాలలో, నియోజకవర్గాలలో, జిల్లాలలో,మండలాలలో,గ్రామాలలో కొనసాగిస్తున్నదన్నారు.




సబ్బండ వర్గాలకు సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని అందించేంతవరకు విశ్రమించేది లేదన్నారు. నేతాజీ చూపిన బాటలో ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, భారత దేశం ప్రపంచంలో కెల్లా అత్యంత బలమైన దేశంగా రూపొందించే వరకు అలుపెరుగకుండా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ ప్రయాణంలో మహిళలకు,యువకులకు, నాయకత్వ నిర్మాణంలో అవసరమైన తర్ఫీదు ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ప్యారసాని దుర్గేష్, భారత మురళి, మడత కిషోర్, స్వప్న, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులు తమకు నైపుణ్యం ఉన్న రంగంలో రాణించాలి

### ఫ్రాబెల్స్ గార్డెన్ పాఠశాల

### సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

వార్త మిర్రర్, మల్కాజ్ గిరి : విద్యార్థులు తమకు నైపుణ్యం ఉన్న రంగంలో రాణించినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రశాంత్ నగర్ లోని ఫ్రొబెల్స్ గార్డెన్ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ఇందుమతి, వినూతన, వికాసిత ఆధ్వర్యంలో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు తమకు నైపుణ్య ఉన్న రంగాల్లో రాణించే విధంగా పాఠశాల యజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు.సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల ని ఎమ్మెల్యే ప్రసంశించారు. కార్యక్రమం లో కార్పొరేటర్ మురుగేష్, మల్లికార్జున, శ్రీను పాల్గొన్నారు.



### కొండముచ్చుల ఫ్లెక్సీ తో కోతులు పరార్

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జనవరి 23 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ నక్కలగుట్ట నరసింహ స్వామి దేవాలయంలో కోతుల మంద చేసే ఆకృత్యాల వల్ల భక్తులు ఎంతో ఇబ్బందికి గురవుతున్నారు. భక్తులు స్వామి వారికి తెచ్చే ప్రసాదాలు, కొబ్బరి కాయలు,భక్తుల బ్యాగులు ఎత్తుకెళ్ళటం వల్ల ఆర్థికంగాను నష్టపోతున్నారు. నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సంకోజీ మహేష్, అర్చకులు వంశీ కృష్ణా లకు కొందరు భక్తులు కోతుల సమస్య తొలిగిపోయెందుకు కొండ ముచ్చు ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే బయపడి పోతాయి అని సూచించారు. వారి సలహా మేరకు కొండ ముచ్చు ఫ్లెక్సీ దేవాలయ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేశామని చైర్మన్ మహేష్, అర్చకులు వంశీ కృష్ణా తెలిపారు. వీరు మాట్లాడుతూ కొండముచ్చు ఫొటోతో ఉన్న ఫ్లెక్సీలు చూసి కోతులు బయపడి దేవాలయ ఆవరణలోకి రావటానికి బయపడుతున్నాయని నిజంగా ఇది చాలా ఆశ్చర్యానకంగా ఉందని అన్నారు. కోతుల వల్ల ఇబ్బంది పడనివారు లేరు అనే మాటలో అతిశయోక్తి లేదని వీటి వల్ల ఇబ్బంది పడే వారు ఈయొక్క కొండ ముచ్చు ఫొటో ఫ్లెక్సీలు వాడి వాటి ఇబ్బంది నుండి విముక్తి పొందగలరని సూచించారు.



### అధైర్య పడొద్దు అండగా జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్

### :::కడ్తాల్ మాజీ జెడ్పిటిసి.. దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలోని పలు మృతుల కుటుంబాలను జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించారు.కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన దేవరీ శాంతమ్మ,కుమ్మరి లక్ష్మయ్య మృతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం సిద్ది గారి శివ దశదినకర్మ కార్యంలో పాల్గొన్నారు.ఒక్కొక్క కుటుంబానికి రూ"5000 రూపాయలు చొప్పున మూడు కుటుంబాలకు అందించగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సిద్ధిగారి శివ కుటుంబానికి రూ "30000 ఆర్థిక సాయం అందించారు. అనంతరం రావిచెడు గ్రామానికి చెందిన కుమ్మరి మల్లయ్య హార్ట్ ఎటాక్ తో మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి మల్లయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఎంపీటీసీ కుమార్ రైతు సమితి అధ్యక్షులు నరసింహ బాలకృష్ణ మాజీ ఏఎంసీ డైరెక్టర్ లాయక్ ఆలీ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు మాజీ వార్డు సభ్యులు గణేష్ నాయకులు అంజి జితేందర్ రెడ్డి రమేష్ పవన్ కృష్ణ శ్రీకాంత్ రమేష్ సురేష్ దాసు వెంకటేష్ శివ యాదయ్య శ్రీశైలం సైదులు టిక్ లాల్ కృష్ణ కుమార్ ఇమ్రాన్ మల్లేష్ శ్రీను రాజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### మృతుడి కుటుంబాని పరామర్శించిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని గుడిగానీపల్లి గ్రామంలో అనారోగ్యంతో అకస్మాత్తుగా జక్క రాణిమ్మ మరణించడం జరిగింది.ఈ విషయాన్ని స్థానిక బిజెపి నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర బిజెపి నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరుకుంటూ తక్షణ ఆర్థిక సహాయంగా రూ "5000 రూపాయలు అందజేయడం జరిగింది. అధైర్య పడవద్దు అండగా నేనుంటానని భవిష్యత్తులో కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల జంగయ్య, పిల్లెల్ల కృష్ణ కుమార, తుప్పల వెంకటేష్, ప్రదీప్ గౌడ్, బిట్ల రాజేందర్ రెడ్డి ,బొడ్డు రాము, పెద్దపులని చిన్నరాజు మరియు నక్క కృష్ణ పాల్గొన్నారు.






### ఎవ్వరూ ఆందోళన చెందొద్దు అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలు. ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ జనవరి 23:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో, ఆడవిదేవులపల్లి మండల కేంద్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై అర్హుల జాబితా పై ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ సభలలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నిజమైన అర్హులను ప్రజా సమక్షంలో ప్రజల చేత ఆమోదం చేయించి ప్రతీ పేద వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందకూడదు ఇది నిరంతర ప్రక్రియ జాబితాలో రాణి వారు తమ దరఖాస్తులను అధికారులకు అందజేయగలరు. గత పాలకులు చేసిన సంక్షేమ పథకాల దుర్వినియోగం కాకుండా, గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా చేసేందుకు ఈ ప్రజా అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా అందరికీ న్యాయం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల వైపు ప్రజలు చూస్తున్నారు... ఎగిరేది ఎర్రజెండా

**ప్రజా ఉద్యమాలతో పాలకుల విధానాలను ఎండగట్టుతాం**

**25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో సీపీఎం రాష్ట్ర మహాసభలు**

**ప్రధాని మోడీనీ ప్రమాణస్వీకారానికి పిలవకుండా మిత్రద్రోహం చేసిన ట్రంప్**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వీరభద్రం**





మిర్యాలగూడ జనవరి 23:- పాలకుల విధానాలు చూసి ప్రజలు విసిగిపోయారని రాబోయే కాలమంతా ఎర్రజెండాదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో గురువారం గాదే శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. ముందుగా ఈదులగూడెంలోని సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడే సిపిఎం జెండాను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవిష్కరించారు. అక్కడినుండి రాజీవ్ చౌక్ మీదుగా రామచంద్ర గూడంలోని గాదె శ్రీనివాసరెడ్డి స్తూపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. గాదే శ్రీనివాస్ రెడ్డి స్తూపాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ



ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మితో కలిసి ఆయన మాట్లాడారు. పేదల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు. దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని కమ్యూనిస్టులను అంత చేయడం ఎవరి తరం కాదని చెప్పారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు అమెరికాలో ట్రంప్ గెలిస్తే దేశానికి లాభం జరుగుతుందని కొందరు భావించారని కానీ భవిష్యత్తులో 200% పనులు సరిగా అవకాశం ఉందని ఇది దేశ ఆర్థిక వ్యవస్థ పై భారం పడుతుందని చెప్పారు. ట్రంపు ఆంక్షలు వల్ల భవిష్యత్తులో దేశ యువతకు నష్టం జరుగుతుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిన స్వభావం మాత్రం మార్చుకోలేదని విమర్శించారు సంక్షేమాన్ని రద్దుచేసి రాజ్యాంగాన్ని చట్టాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు మైనార్టీలపై దాడులు చేస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రైతు ఉద్యమాలు జరుగుతున్నాయని భవిష్యత్తులో శ్రామికరంగా ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ఇచ్చిందని ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం స్వేచ్ఛ కల్పిస్తూ నిర్బంధాలను రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అఖిలపక్షాల అభిప్రాయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలకు గురికావాల్సి వస్తుందని చెప్పారు. ప్రజా సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించేందుకు ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, నారీ ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, రవి నాయక్ శశిధర్ రెడ్డి, వరలక్ష్మి పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి,వినోద్ నాయక్, ఆయూబ్ గాదె శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు గాదె పద్మ, ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# డా.రెడ్డిస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, డిగ్రీ అభ్యర్థులకు మెగా జాబ్ మేళా

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 23 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్.కె.ఎన్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఈ నెల 28వ తేదీన 28/01//2025) మంగళవారం రోజున డాక్టర్ రెడ్డిస్ ల్యాబరేటరిస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.నారాయణ, రెడ్డి ల్యాబ్స్ హెచ్ ఆర్ ఐ.అచ్యుత రామరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-2024 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించివారికి, అలాగే డిగ్రీ బిఎస్సి కోర్సులో కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా చదివి 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించివారికి, తెలుగు భాషపై పట్టు ఉండి, ఇంగ్లీష్ భాషపై ప్రాథమిక అవగాహన కలిగిన విద్యార్థులను ప్రతిభ ఆధారంగా డా.రెడ్డీస్ లాబోరేటరీస్ వారు ఎంపిక చేసుకొని పై చదువులు చదివిస్తూ, ఉద్యోగ అవకాశం కల్పిస్తుందని, తగిన వేతనం కూడ ఇస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులలో ఇంటర్మీడియట్ పూర్తి చేసినవారు ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ మెమోలు,రెండు పాస్ ఫొటోలు, ఆధార్ కార్డు, ఆదాయం సర్టిఫికెట్, డిగ్రీ పూర్తి చేసినవారు. ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్, డిగ్రీ, మెమోలు, రెండు పాస్ ఫొటోలు, ఆధార్ కార్డు, ఆదాయం సర్టిఫికెట్ వంటి ఒరిజినల్ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. వివరాలకు డా. పి. తిరుపతి, ఏం. విజేందర్ రావు, బి. రాజేశం 9963117456, 9440169997, 9177877306 మొబైల్ నెంబర్లు యందు సంప్రదించాలని పేర్కొన్నారు.






## సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను పరామర్శించిన వల్లారపు శ్రీనివాస్‌కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 23.... డెహారాడూన్ లో హార్ట్ స్ట్రోక్ కి గురై స్టంట్స్ వేయించున్న మాజీ మంత్రి, మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎం ఎల్ ఏ పద్మారావు గౌడ్ ని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్.ఈసందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పద్మారావుగౌడ్ ను పరామర్శించిన వారిలో వల్లారపు శ్రీనివాస్ తోపాటు తెదేపా సీతాఫలమండీ డివిజన్ అధ్యక్షుడు జి.వి క్రిష్ణ, తెదేపా సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, చిరంజీవి రాజు, తెదేపా రాష్ట్ర నాయకురాలు శశిరేఖ, బుపిన్ తదితరులు ఉన్నారు.

# హబ్సిగూడ ప్రాంతంలో కూలిన గోడను పరిశీలించిన ఓయూ వైస్ చాన్స్‌లర్ ప్రొ. కుమార్ మొలుగరం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 23 : ఉస్మానియా విశ్వ విద్యాలయం హబ్సిగూడ ప్రాంతంలో కూలిన యూనివర్శిటీ గోడను ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం పరిశీలించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితెందర్ నాయక్ తో పాటు ఎస్టేట్ సెల్ డైరెక్టర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ లతో కలిసి గోడ కూలిన ప్రాంతాన్ని సందర్శించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయ భూములను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ స్పష్టం చేశారు. గోడ కూల్చిన వ్యక్తులపై ఫిర్యాదు చేయటంతో పాటు న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేటు వ్యక్తులు కూల్చిన గోడను ఇప్పటికే తిరిగి నిర్మించామని.... పూర్తి స్థాయి గోడను వెంటనే పునరుద్ధరించాలని ఎస్టేట్ సెల్ విభాగాన్ని ఆదేశించారు. యూనివర్శిటీ చుట్టూ ఉన్న భూములపై నిఘా పెంచాలని ఓయూ సెక్యూరిటీ విభాగానికి చెప్పారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలని.... ప్రైవేటు వ్యక్తుల కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఓయూకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలు ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత విభాగాలతో పరిపాలనా భవన్ లో ప్రొఫెసర్ కుమార్ సమీక్షించారు.



## సుభాష్ చంద్రబోస్ పోరాటం నేటి యువతకు ఆదర్శం

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 23 : నేతాజీ యూత్ వారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని గురువారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లో ఘనంగా నిర్వహించారు. జెండా కూడలి ఆవరణలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా అల్లిపూర్ స్పెషల్ ఆఫీసర్, రాయికల్ మండలం తహసీల్దార్ ఖయ్యూమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శనీయం. ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి భారతీయుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన యోధుడు అని అన్నారు. అనంతరం అల్లిపూర్ శివాలయం మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న డ్రైనేజీ పై స్లాబ్ నిర్మాణం గురించి గ్రామస్తులు వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనికి తహసీల్దార్ సానుకూలంగా స్పందించి తప్పకుండా చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి బాలే చంద్రశేఖర్, మోర వెంకటేష్, ఫాక్స్ చెర్మన్ రాజలింగం, అంగడి భూమేశ్వర్, అంగడి పరమేశ్వర్, వేముల సతీష్, నామని శేఖర్, పొట్టవత్తిని నాగభూషణం, ఎంబారి వెంకటేష్, గురులింగు మఠం వినయ్, మిట్టపల్లి రాజేందర్, మిట్టపల్లి రవి, అనుమల్ల రాజేందర్,వేల్పుల ప్రవీణ్ అత్తినేని శంకర్, అత్తినేని రాజన్న, పోతు శ్రీనివాస్, శ్రీకాంత్,సుతారి తిరుపతి మరియు నేతాజీ యూత్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





## నారా లోకేష్ బర్త్ డే సందర్భంగా దుప్పట్ల పంపిణీ, మొక్కలు నాటి రోగులకు బ్రేడ్స్ పంపిణీ

**యువగళంతో సత్తా..తెదేపా భవిష్యత్ లోకేష్: తలారి శ్రీనివాసరావు**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 23.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి విద్యా శాఖ మంత్రి ,జాతీయ టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా చంద్ర బాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ ,స్కూల్ ఆఫ్ సీబీఎన్ ఆధ్వర్యంలో రాత్రి బంజా రాహిల్స్ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నుండి ,నిమ్స్ , గాంధీ ఆస్పత్రి, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట బాణసంచ కాల్చి ,మిఠాయిలు పంచుకొని కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. గురువారం ఉదయం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మొక్కలు నాటి, ఆర్టీసి ఆస్పత్రిలో రోగులకు బ్రేడ్స్ , పండ్లు పంపిణీ చేశారు. నారా లోకేష్ కి వెంకటేశ్వర స్వామి,కుటుంబ సభ్యుల, ఆశీర్వాదం ఉండాలని,ప్రజా జీవితంలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. అయిన యువ గళం తో విమర్శిస్తున్న నోళ్లు మూయించిన ఫైటర్ అన్నారు. సభ్యత్వ నమోదు కోటి దాటి రికార్డ్స్ సృష్టించడం వెనుక లోకేష్ కృషి శ్రమ దాగి ఉన్నట్లు అఖిల భారత సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఓయూ పీహెచ్డీ స్టూడెంట్ తలారి. శ్రీనివాసరావు అన్నారు. సభ్యత్వం కలిగి ఉన్న కార్యకర్తలకు భీమా ఇవ్వడం హర్షణీయం అన్నారు. రానున్న రోజుల్లో లోకేష్ నాయకత్వం లో ముందుకు పోతాం అన్నారు.ఈ కార్యక్రమంలో సీబీఎన్ ఫ్యాన్స్ , ఓయూ విద్యార్థులు వేమూరి.నరేష్, రాము, వినయ్ ,ప్రశాంత్, ప్రణీత్, తాన్వేష్, విష్ణు , గోపి ,సందీప్ ,గోపీ, గణేష్ , టి.నాగరాజు, సంజయ్ ,రాము పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన -స్ఫూర్తి ఫౌండేషన్

**వీరమల్ల యశోద మరణం బాధాకరం-రాపర్తి సురేష్ గౌడ్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన, నిరుపేద గీతా కార్మిక కుటుంబానికి చెందిన వీరమల్ల యశోద మరణించిన విషయం తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, రాపర్తి సురేష్ గౌడ్ తక్షణ సహాయం కింద 5000/ వేల ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు, వీరమల్ల యశోద మరణించడం బాధాకరమన్నారు, వారి కుటుంబానికి అండగా స్ఫూర్తి ఫౌండేషన్ ఉంటుందని తెలిపారు, ఈ అధిక సహాయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్, శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రాపర్తి కరుణాకర్ గౌడ్, ఉప్పల ఆంజనేయులు, రాసాల విజయ్ సాగర్, బిజెపి సీనియర్ నాయకులు, వీరమల్ల జంగయ్య గౌడ్, వీరమల్ల నరసింహ గౌడ్, వీరమల్ల అంజి గౌడ్, వీరమల్ల లింగస్వామి గౌడ్, తదితరులు మృతురాలి యశోద మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు